క్లుప్తంగా

నేడు నీట్ ర్యాంకర్లకు అభినందన సభ

గుంటూరు మెడికల్: నీట్ – 2023 అండర్‌గ్రాడ్యుయేట్ ఫలితాల్లో ప్రతిభ చూపిన టీబీసీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు ఏపీ బీసీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు బ్రాడీపేటలోని సిందూరీ హోటల్‌లో కార్యక్రమం జరుగుతోందన్నారు. నీట్ ఫలితాల్లో 2500 లోపు ర్యాంకు సాధించిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన టీబీసీ అభ్యర్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు నగదు, ఒక స్టెతస్కోప్ బహుమతిగా ఇస్తామన్నారు.

పార్టీలో పనిచేసే వారికి తగిన గుర్తింపు

పట్నంబజారు: పార్టీలో పనిచేసే కార్యకర్తలకు న్యాయం జరగడంలో ఆలస్యం అవుతుందేమో కానీ... అన్యాయం మాత్రం జరగదని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. గుంటూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా ఎన్నికైన బందా రవీంద్రనాథ్‌కు గార్డెన్స్‌లో ఎమ్మెల్సీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి అభినందన కార్యక్రమం జరిగింది. జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మేయర్ మనోహర్‌నాయుడు పాల్గొన్నారు.

మారుతీనగర్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం

- గాంధీజీ కలల స్వరాజ్యాన్ని జగనన్న సాకారం చేశారు
- ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, నగర కమిషనర్ కీర్తి చేకూరి



ధ్రువ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గిరి, ఎమ్మెల్సీ చంద్రగిరి, కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్ (గుంటూరు తూర్పు): సచివాలయ వ్యవస్థతో పరిపాలన ప్రజల వద్దకు ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, నగర కమిషనర్ కీర్తి చేకూరిలు పేర్కొన్నారు. శనివారం మారుతీనగర్ మెయిన్ రోడ్డులో ప్రజాప్రతినిధులతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు. జగనన్న సురక్ష ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అవసరమైన ధ్రువపత్రాలు, పథకాలు చేరువ చేయడం జరుగుతుందన్నారు. పేదలు ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వ అధికారులనే వారి వద్దకు పంపిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దన్నారు. ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ గతంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు కావాలి అంటే వేలకు వేలు ఖర్చుతో పాటు, నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఇంటి ముందుకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. ప్రతినెలా 1న పింఛన్ కూడా ఇంటి వద్దకే వచ్చి వలంటీర్లు ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థిక, సామాజికంగా ఉన్నత స్థానంలోకి రావాలనే ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు. విద్యా వ్యవస్థలో ప్రస్తుతం వచ్చిన విప్లవాత్మక మార్పుల వలన భవిష్యత్ తరాలకు భరోసాని సీఎం జగన్ కల్పించారన్నారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మిగిలిపోయిన అర్హులు, సమస్యలను గుర్తించేందుకు ప్రతి ఇంటినీ సందర్శించేలా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నెలరోజుల పాటు చేపట్టనున్నదని, ప్రతి గడపకు వలంటీర్లు, సచివాలయ కార్యదర్శులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు వెళ్లేలా కార్యాచరణ రూపొందించారని పేర్కొన్నారు. సదరు కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా 39 వార్డుల్లో వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి వివిధ పథకాలకు లబ్ధిదారుల అర్హుల వివరాలు, అవసరమైన ధ్రువపత్రాల అర్జీలను సేకరించారన్నారు. డివిజన్ పరిధిలోని 5 సచివాలయాల్లో శనివారం క్యాంప్ ద్వారా సుమారు 12 వందల సర్టిఫికెట్స్ అందిస్తున్నామని, వాటిలో అధిక శాతం ప్రస్తుతం విద్యా సంవత్సరానికి అవసరమైన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయన్నారు. అలాగే వార్డు సచివాలయం పరిధిలో ఎటువంటి ప్రభుత్వ సేవలైన సంబంధిత కార్యదర్శి ద్వారా పొందవచ్చన్నారు.

జగనన్న సురక్షలో భాగంగా డివిజన్లలో స్థానిక సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అనంతరం సురక్ష క్యాంప్ లో వివిధ అంశాల్లో దరఖాస్తు చేసుకున్న వారికీ ధ్రువపత్రాలను అందించారు. జగనన్న సురక్ష క్యాంప్‌లు శనివారం మారుతి నగర్, నల్లచెరువు 22వ లైను, పాత గుంటూరు మణి హోటల్ సెంటర్, నల్లచెరువు 6వ లైన్, పాత గుంటూరు అంజనేయ స్వామి గుడి, బుడంపాడు వార్డు సచివాలయం దగ్గర జరిగాయని, 6 ప్రాంతాల్లో కలిపి వివిధ రకాల 5949 సర్టిఫికెట్స్ అందించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ జుమ్మాబి, ఎస్ఈ భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్, డి.ఈ.ఈ. మహ్మద్ రఫిక్, పశ్చిమ తహసీల్దార్ సాంబశివరావు, నోడల్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వేర్వేరు డివిజన్లలో...

రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకే సీఎం వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టారని, సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 19, 20 వ డివిజన్లలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో నిర్వహించారు

తాగునీరు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

నెహ్రూనగర్: తాగునీరు, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, నగర కమిషనర్ కీర్తి చేకూరిలు తెలియజేశారు. శనివారం ఉద్యోగ నగర్‌లో నూతన రిజర్వాయర్, స్పోర్ట్స్ పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రగిరి, ఎమ్మెల్యే గిరి మాట్లాడుతూ ఉద్యోగనగర్ వద్ద నూతన రిజర్వాయర్ నిర్మాణం వలన సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న స్థానిక ప్రజల దాహార్తి తీరనుందన్నారు. స్థానిక ప్రజలు ఎంతో కాలంగా తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకురాగానే వెంటనే కౌన్సిల్‌లో పెట్టి ఆమోదం తెలిపారన్నారు. స్పోర్ట్స్ పార్క్ ఏర్పాటు వలన స్థానిక యువతకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని, ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు త్వరగా సిద్ధం చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి వార్డులో ప్రజలకు తాగునీరు, మౌలిక వసతుల కల్పనకు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుజ్జనగుండ్ల ప్రాంతంలో రిజర్వాయర్ పరిధిలో గృహాలు పెరిగినందున పూర్తిస్థాయిలో స్థానిక ప్రజలకు తాగునీరు అందడంలేదని ప్రజాప్రతినిధులు తెలిపిన మీదట ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో రూ.4.5 కోట్ల అంచనాలతో ఉద్యోగ నగర్‌లో నూతన రిజర్వాయర్ నిర్మాణానికి ఆమోదం తెలపడం జరిగిందన్నారు. అదే విధంగా ఉద్యోగ నగర్ లోనే ఉన్న జీఎంసీకి చెందిన మరో ఖాళీ స్థలంలో వివిధ క్రీడాంశాలకు వీలుగా స్పోర్ట్స్ పార్క్ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ జుమ్మాబిబాబు, ఎస్ఈ భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

కోర్టు నోటీసు

IN THE COURT OF THE IV ADDL. DIST. JUDGE : GUNTUR
A.S. No. 93 / 2020

Between:
Tripuramallu Venkateswara Rao & Others ...Appellants
And
Mamillapalli Veeramma & Others ...Respondents

To,
R-4:Konnna Reddy Chaama Reddy, S/o. Rami Reddy, R/o. Door No.2 & 9b, Nagaram Palem, Guntur City 522004.

[illegible] 27-07-2023న ఉ॥ గం॥ 10-30ని॥లకు [illegible]

శ్రీ కొత్తపాటి [illegible]

తేదీ: 27-07-2023

గోటింటరాజు సాయికృష్ణ శ్రీనివాస్
అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, గుంటూరు.

కేర్ వెల్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం



గుంటూరు మెడికల్: పేదలకు అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నామని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ షేక్ నాగూర్ బాష తెలిపారు. డాక్టర్స్ డే, హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్థానిక గుంటూరువారితోటలోని కేర్ వెల్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ నాగూర్‌బాషా మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గత సంవత్సరం డాక్టర్స్ డే రోజు తమ హాస్పటల్‌ను ప్రారంభించామని వివరించారు.

- **జెడ్పీ చైర్‌పర్సన్ తనిఖీలు**

గుంటూరు ఎడ్యుకేషన్: జెడ్పీ కార్యాలయంలోని వివిధ విభాగాలను శనివారం జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆకస్మికంగా తనిఖీ చేశారు. జెడ్పీలో ప్రతి శనివారం మధ్యాహ్నం పేట నిర్వహిస్తున్న పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఆమె జెడ్పీ ప్రాంగణాన్ని పరిశీలించారు.

- **సీఏల పాత్ర కీలకం**

గుంటూరు ఎడ్యుకేషన్: దేశ ఆర్థిక ప్రగతిలో సీఏలు కీలకపాత్ర పోషిస్తున్నారని తెనాలికి చెందిన కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం శ్రీనివాసరావుతోటలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) గుంటూరు శాఖ కార్యాలయంలో 75వ చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గుంటూరు శాఖ కార్యదర్శి చింతా రఘునందన్, సీఏలు భరద్వాజ్, నరేష్, మృత్యుంజయరావు, ఇతర సీఏలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

- **సేవా భావం, సామాజిక బాధ్యత కీలకం**

గుంటూరు ఎడ్యుకేషన్: వైద్య వృత్తిలో సేవా భావం, సామాజిక బాధ్యత కీలకమని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ జి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. అరండల్‌పేటలోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) కార్యాలయంలో శనివారం డాక్టర్స్ డే, సీఏడే సందర్భంగా నగరానికి చెందిన ప్రముఖ డాక్టర్లు, సీఏలను సత్కరించారు. ప్రముఖ వైద్యులు జీవీ కృష్ణారావు, మద్దుల ఇందిర, కె. రామ లింగేశ్వరరావు, వెంకట్రామయ్య, నీలి భరతేశ్వరరావు, డీవీ మధుసూనదరావు, వందనపు లక్ష్మణ్, రామ్‌కుమార్, అమర్‌తో పాటు సీఏలు చింతా కృష్ణారావు, పులికొండ పిచ్చయ్య, కొత్తమాసు శ్రీనివాసరావు, గార్లపాటి సత్యనారాయణను సత్కరించారు.

- **క్యాన్సర్ మందులు అందజేత**

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో క్యాన్సర్ రోగులకు నాట్కో ట్రస్టు తరుపున రూ. 15 లక్షలు ఖరీదుచేసే మందులను నాట్కో ట్రస్టు వైస్ చైర్మన్ నన్నపనేని సదాశివరావు శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబుకు అందజేశారు. జీజీహెచ్ నాట్కో సెంటర్ మూడో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.

- **మందుల విభాగంలో నాల్గో కౌంటర్**

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో మందుల విభాగం నాల్గో కౌంటర్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఇప్పటి వరకు మూడు కౌంటర్లు మాత్రమే పని చేయడం వల్ల ఇబ్బందులు పడ్డారన్నారు.

ఉత్తమ వైద్యులుగా రాణించేది.. సేవా స్ఫూర్తితోనే

భాష్యం రామకృష్ణ



మాట్లాడుతున్న భాష్యం రామకృష్ణ

గుంటూరు ఎడ్యుకేషన్: మనుషుల ప్రాణాలను కాపాడే గొప్ప బాధ్యత వైద్యవృత్తికే ఉందని, నిబద్ధత, సేవా స్ఫూర్తిని అలవర్చుకున్నప్పుడే ఉత్తమ వైద్యులుగా రాణించగలరని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ అన్నారు. చంద్రమౌళీనగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో శనివారం డాక్టర్ బీదన్ చంద్రరాయ్ జయంతి సందర్భంగా డాక్టర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. జీజీహెచ్ విశ్రాంత సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి, జీజీహెచ్ గ్రాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం. కవిత, ప్రముఖ గుండె శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ కె.సుధాకర్‌లు ప్రసంగించారు. ముందుగా డాక్టర్ బీదన్ చంద్రరాయ్ చిత్రపటానికి పూలమా వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల ముఖ్య సలహాదారు మైకేల్ రాజు, భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు, పూర్వ విద్యార్థిని నందిని, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible] 1374/1995 [illegible] 404 [illegible] 444 [illegible] 431 [illegible] 152 [illegible]

చాగంటి రఘురామి రెడ్డి,
7/4 అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9154091969